అనుదినం జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

1

గురువారం 03 ఆగస్టు 2023

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ - వాంకిడి

కొన్ని రోజుల నుండి ఎంపీడీఓ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. బుధవారం సమ్మె శిబిరానికి ఎంపీపీ విమలాబాయి చేరుకొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టడంతో గ్రామాల్లో తీవ్ర అపరిశుభ్రత నెలకొందని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తమ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. పంచాయతీ కార్మికులు విధుల్లో చేరితే డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా మంత్రి, జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా తనవంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

12న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - దహెగాం

పాత పెన్షన్ అమలుకు ఈ నెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయు మండల అధ్యక్షుడు కంబాల జయేందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనం విరామ సమయంలో ఛలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు మహేష్, గౌరవ అధ్యక్షుడు నారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు భరత్, ప్రవీణ్, గోపి పాల్గొన్నారు.

వర్షాలతో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు విఘాతం కల్గొద్దు

- రోజుకు 1.90లక్షల టన్నులు ఉత్పత్తి
- 1.95లక్షల టన్నుల రవాణా కొనసాగాలి ఏరియా జనరల్ మేనేజర్లతో సీఎండీ ఎన్.శ్రీధర్



నవతెలంగాణ-జైపూర్

వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి నిల్చిపోవద్దు, ఇందుకోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ కారణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణాకు విఘాతం కల్గకుండా చూసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి సంస్థ డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లతో బుధవారం సమీక్షించారు. బొగ్గు ఉత్పత్తికి భంగం కల్గకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను సమీక్షించారు. ఓపెన్‌కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపించడానికి ఇంకా అవసరమైన పంపులు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. ఆగస్టు నెలలో రోజుకు కనీసం 1.90 లక్షల టన్నుల ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల రవాణా జరుపాలి. అదేవిధంగా రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని ఆదేశించారు. ఇందు కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఏరియా జనరల్ మేనేజర్లను ఆదేశించారు.

విద్యుత్ ఉత్పత్తి కొనసాగేవిధంగా బొగ్గు సరఫరా చేయాలి

వర్షాల తీవ్రతలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి నిరాటంకంగా కొనసాగేందుకు సింగరేణి నుండి బొగ్గు సరఫరా కొనసాగాలని సూచించారు. తక్కువలో తక్కువగా ఒక శాతం బొగ్గు అంటే ఐదు లక్షల టన్నుల బొగ్గును నిల్వగా ఉంచుకోవాలని తెలిపారు. ఏరియాల వారిగా అవసరమై ఉన్న కొత్త యంత్రాలను తక్షణమే సమకూర్చుకోవాలని సూచించారు. ఉత్పత్తికి సంబంధించి అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలని డైరెక్టర్లకు సూచించారు. అన్ని ఏరియాల్లో ఓపెన్‌కాస్ట్ గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులను ఇప్పటికే ఖరారు చేసినందున వారితో నిర్దేశిత లక్ష్యాల మేర ఓబీ తొలగింపుకు ఏరియా జనరల్ మేనేజర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. ఆడ్రియాల లాంగ్ వాల్ భూగర్భ గనిలో తరచు సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే నిర్దేశిత రోజువారి బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణ లక్ష్యాలు సాధించాలని ఆర్థిక సంవత్సరం చివరికల్లా కనీసం 720 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులను కూడా సకాలంలో ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఏరియా జనరల్ మేనేజర్లను ఆదేశించారు.

ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, వర్షా కాలంలో పడిన ప్రతి నీటి చుక్కను వృథా పోనియకుండా భూమిలో ఇంకే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో వర్షపు బొట్టును ఒడిసి పట్టు అనే నినాదంతో వాన నీటి సంరక్షణపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వాన నీటిని సరైన పద్ధతిలో నిల్వ చేయడానికి ఉద్దేశించిన ఇంకుడు గుంతల నిర్మాణాల వల్ల నీరు సంరక్షించబడి రాబోయే కాలంలో ప్రజలందరికి ఉపయోగపడతాయని అన్నారు. దీని కోసం ప్రతి ఇంటిపై పడిన వర్షపు నీరు భూమిలో ఇంకే విధంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి నీటి సంరక్షణపై అవగాహన కల్పించడం ద్వారా వథాను తగ్గించడంతోపాటు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డిఆర్డీవో విజయలక్ష్మీ, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, అడెల్లి ఛైర్మెన్ చందు, గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఎంపిడిఓ సరోజ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఎపిఓ లక్ష్మారెడ్డి, ఎపిఎం మాధురి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్త అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని వాన్‌వట్, లోకారి, అంకోలిలో ఆమె పర్యటించి పల్లెప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామీణ ప్రాంతాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో రోడ్లపై వర్షపు నీరు, మురికి కాలువలలో చెత్త ఉండకుండా నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. హరితహారంలో భాగంగా లక్ష్యం మేరకు నర్సరీలలో మొక్కలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అంకోలి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంఆర్ఐ ఆనంద్ కుమార్, గ్రామ సర్పంచ్ భూమన్న, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలి



నవతెలంగాణ - సిర్పూర్(టి)

వరదలతో ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరిగిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారు రెండు వేల ఎకరాల పంట నీటమునిగిందని, 48 ఇండ్లు నేలమట్టం అయ్యాయని, ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి వాగులో ఇద్దరు గల్లంతయ్యారు. వారం రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వారి ఆచూకీ లభించలేదని, ఇంకాను వరదలో గల్లంతైన వారి లెక్క తేలలేదన్నారు. ప్రకృతి చేసిన విధ్వంసానికి అమాయక రైతుల నోట్లో మట్టి పడినట్టు అయినదని, పంటలు నష్టపోయిన రైతులు దిక్కుతోచని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటున్నారన్నారు. నీటి పరివాహక ప్రాంతాల్లో ఉన్న చేన్లు చెరువులను తలపిస్తున్నాయన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం అందజేయాలని, వరదలో గల్లంతై ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆస్తి నష్టం ఇండ్లు కూలిన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ యువజన సంఘం నాయకులు కోటేశ్, దుర్గం వెంకటేశ్, సునీల్ సాయికృష్ణ, నరేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఓపెన్ వర్శిటీ డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

2023-24 సంవత్సరానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌కేఈ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్‌సీలో ప్రవేశానికి ఇంటర్ పాస్ లేదా దీనికి సమాన అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9866398678, 9494314314 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రెబ్బెన: బుధవారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ డి రవిప్రసాద్ సూచన మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా గోలేటిలోని సింగరేణి హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచనలు పోటీలు నిర్వహించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఐ లక్ష్మణ్‌రావు, ప్రధానోపాధ్యాయుడు బి సంతోష్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఆర్ల రెడ్డి, ఉపాధ్యాయులు బాలునాయక్, లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు తొలిమెట్టుపై శిక్షణ

పెంచికల్‌పేట్ : మండకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమం కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నోడల్ అధికారి గుండు యాదగిరి తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు మండలంలోని ఉపాధ్యాయులందరు తొలిమెట్టుపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఉపాధ్యాయులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో చెడ్వాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ కేసులను ఖండిస్తున్నాం

పెంచికల్‌పేట్ : రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగులు దళితుల పక్షాన హక్కులపై మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులను ఖండిస్తున్నట్టు కుల నిర్మూలన వేదిక రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో అవినీతి జరుగుతుందని, బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ 80 వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రజా సంఘాల నాయకులపై అక్రమ ఉప కేసులు నమోదుచేసి ఇబ్బందులు పెడుతున్నారని, ప్రశ్నించే గొంతుకలను మానుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.

సీనియర్ సిటిజన్ మృతి పట్ల సంతాపం

కాగజ్‌నగర్ : తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ సిటిజన్ నీలి నాగయ్య మృతి పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపింది. ఆయన మృతికి విచారం వ్యక్తం చేస్తున్నట్లు అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మూర్త సత్యనారాయణ, నాయకులు జి పూర్ణచందర్, కలికోట రమణయ్య, దేవయ్య, ఎల్లాగౌడ్, వాహబ్ పేర్కొన్నారు.

విద్యార్థులు వెంటనే సంబంధిత కోర్సుల్లో చేరాలి

ఆదిలాబాద్‌టౌన్ : ఇంటర్ పాసైన ప్రతి విద్యార్థి డిగ్రీ, సంబంధిత కోర్సులలో ప్రవేశాలు పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 2022-23 గత విద్యా సంవత్సరం ఇంటర్మీడియేట్‌లో 7103 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో 6412 మంది (90 శాతం) విద్యార్థులు పైచదువుల కోసం డిగ్రీ, వివిధ కోర్సులలో ప్రవేశం పొందారని తెలిపారు. మిగిలిన 691 (10శాతం) మంది విద్యార్థులు వెంటనే సంబంధిత కోర్సులలో చేరాలని పేర్కొన్నారు.

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఆదిలాబాద్‌టౌన్ : మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమశాఖ హైదరాబాద్ వారు యుపీఎస్సీ-సివిల్ సర్వీస్ 2024 పరీక్ష కోసం 2023-2024 విద్యా సంవత్సరంలో 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇస్తున్నట్టు డిఎండబ్ల్యూఓ కృష్ణవేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఈ నెల 13వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆవిష్కరణలకు కేంద్రం ఆర్జీయూకేటీ





నవతెలంగాణ-బాసర

నూతన ఆవిష్కరణలకు కేంద్రం ఆర్జీయూకేటీ అని వైస్ ఛాన్సలర్ వెంకటరమణ అన్నారు. బుధవారం డైరెక్టర్ సతీష్ కుమార్‌తో కలిసి యూనివర్సిటీలో మొదటి సంవత్సరం పియుసి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి వెంకటరమణ మాట్లాడుతూ ఆర్జీయూకేటీ ఆరు సంవత్సరాల పాటు ఉచిత సాంకేతిక విద్యను అందిస్తుందని, 9000 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. యూనివర్సిటీలో చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందడంతో వారి ఆలోచనలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం సాంకేతిక విద్య అందిస్తోందని తెలిపారు. మొదటి సంవత్సరం పియుసి విద్యార్థులకు కంప్యూటర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు త్వరలో ల్యాప్‌టాప్‌లను అందిస్తామని తెలిపారు. బాలబాలికల వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆర్జీయూకేటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఐటీ హబ్ లో ఆర్జీయూకేటీ బాసరకు ఇన్నోవేషన్ కోసం కొంత భాగాన్ని కేటాయిస్తున్నారని, సహకరించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దళితుల భూముల్లో ఆర్టీసీ డిపో ఏర్పాటు తగదు : కేవీపీఎస్



నవతెలంగాణ-జైపూర్

దళితుల స్వాధీనంలో ఉన్న భూమిలో ఆర్టీసీ డిపో ఏర్పాటు తగదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్కె మోహన్ పేర్కొన్నారు. బుధవారం బాధితులతో కలిసి సంఘటనా స్థలంలో మాట్లాడారు. చెన్నూర్ గెర్రె కాలనీ శివారు సర్వే నెం.869.28.1లో గల ఎకరం 20 గుంటల భూమి దళితుల సాగులో ఉన్నట్లు తెలిపారు. 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దళితుల భూమిలో ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆర్టీసీ బస్సు డిపో నిర్మించడానికి నిర్ణయించడం బాధాకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే భూమి పూజ చేస్తున్న సమయంలో బాధిత దళిత మహిళలను పోలీసులు అరెస్ట్ చేసి సాయంత్ర వరకు స్టేషన్‌లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలైన బాధిత ఒంటరి మహిళలకు ఇది తప్ప మరో ఆధారం ఏమీ లేదని, భూమిలో డిపో ఏర్పాటును వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. చెన్నూర్ శివారులో వందల ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చెరలో ఉన్నప్పటికీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ పేదల భూములను బలవంతంగా లాక్కోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యే బాల్క సుమన్ వెంటనే స్పందించాలని, ఆయన తీరును చూసి కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత మహిళలు బోగె మల్లీశ్వరి, రాజేశ్వరి, చిన్న రాజేశ్వరి ఉన్నారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి



నవతెలంగాణ - రెబ్బెన

సింగరేణిలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని బుధవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మికుల కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి సాగర్‌గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2018 ఎన్నికల సందర్భంగా రామగుండంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, సింగరేణి ఎన్నికల సందర్భంగా కల్వకుంట్ల కవిత కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. సింగరేణిలో సుమారు 35 వేల మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, సింగరేణి లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉందన్నారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాలో 40 శాతం వాటా ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సీఎంపీఎఫ్ వివరాలు తెలియజేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సింగరేణి అభివృద్ధిలో కాంట్రాక్టు కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వెంటనే ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయశంకర్, సుగుణాకర్, ఎం జంపన్న, కె జీవంత్‌రావు, కె సదయ్య, శంకర్, యశ్వంత్‌రావు పాల్గొన్నారు.

ఎఐఎస్ఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఎఐఎస్ఎఫ్ కాగజ్‌నగర్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం రవీందర్ తెలిపారు. అధ్యక్షుడిగా కార్తీక్, కార్యదర్శిగా శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా దినేష్, సహాయ కార్యదర్శిగా రయీస్, కోశాధికారిగా రఘును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, వసతిగృహాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

మార్కెట్ అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి అల్లోల



సారంగాపూర్ : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.13కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు బుధవారం దేవాదాయ, న్యాయ అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కలెక్టర్ వరుణ్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణాల సముదాయంతో మార్కెట్‌కు ఆదాయం చేకూరి రైతులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

మండలంలోని రైతువేదికలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద 36 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మండలంలో రూ.36లక్షల4వేలు పేదింటి తల్లులకు పంపిణీ చేశామన్నారు. అనంతరం విద్యార్థులకు 1.60వేల విలువగల బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ప్యారమూర్‌కు చెందిన 20, ధని గ్రామానికి చెందిన 14 మందికి ఇళ్లస్థలాల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, అడెల్లి ఛైర్మెన్ చందు, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపిడిఓ సరోజ, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



కౌటాల : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ సెక్టోరియల్ అధికారిని జి స్వర్ణ బుధవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను పరిశీలించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని ఆమె అన్నారు. భోజన సామగ్రిని పరిశీలించి మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలని, అదేవిధంగా గుణాత్మకమైన విద్యనందించి విద్యార్థినిలను ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. బోధన పట్ల, భోజన సామగ్రి పట్ల, విద్యార్థినిల పట్ల నిర్లక్ష్యం వహించినట్టయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటానిని ఆమె హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ - సిర్పూర్(టి)

వర్షాకాలంలో సీజన్‌లో వచ్చే వ్యాధులను విస్తరించకుండా చుట్టు పక్కల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, అనారోగ్యంగా ఉన్న సమయంలో అందుబాటులో ఉన్న వైద్యసిబ్బంది సూచించిన నియమాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని లోనవెల్లి ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని నవత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో పిల్లలకు సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. గతకొన్ని రోజుల నుండి గురుకులంలో కండ్ల కలలతో బాధపడుతున్న విద్యార్థులను పరిశీలించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ వర్షాకాలం వెళ్లే వరకు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి రోజు శుభ్రంగా ఉండాలన్నారు. అలాగే చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే గురుకులంలో ఉన్న హెల్త్ సూపర్‌వైజర్‌కు, సిబ్బందికి తెలపాలని సూచించారు. ఆమె వెంట హెల్త్ సూపర్‌వైజర్ నర్సయ్య, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్త కవిత ఉన్నారు.

మూగజీవాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



కౌటాల : మూగజీవాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని తుమ్మిడిహేటి గ్రామంలో పశు వైద్యశిబిరం ఏర్పాటుచేసి మూడు నుండి నాలుగు నెలల వయసు పైబడి ఆవు జాతి, గేదె జాతి పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితంగా టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు రెండు నుండి చివరి వరకు నెల రోజుల పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ మండలంలోని అన్ని గ్రామాల్లో వేయడం జరుగుతుందని, మూగజీవాలకు ఎలాంటి వ్యాధులు సోకిన రైతులు వెంటనే తమకు సమాచారం అందించి తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తుమ్మిడిహేటి సర్పంచ్ చరాందాస్, వైద్యసిబ్బంది సంజయ్, రాజన్న, ప్రకాష్, భిక్షపతి, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-తాంసి

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామానికి చెందిన రోహిత్(21) మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకొని, విగత జీవిగా ఉండగా తల్లి బుధవారం ఉదయం చూసి చుట్టూ పక్కల వారికి తెలుపగా పోలీసులకు సమాచారం అందించారు. తన కొడుకు ప్రేమపెళ్లి వ్యవహారంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని బోరున విలపించారు. ఎస్సై రాధిక సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్

గురువారం 03 ఆగస్టు 2023

కలెక్టర్‌ను కలిసిన ఆర్టీసీ ఆర్‌ఎం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ ఆర్‌ఎం సోలోమన్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు.

బూర్నూరును సందర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

- ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని డిమాండ్



నవతెలంగాణ- ఆదిలాబాద్ రూరల్

వడగండ్ల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన ఆదిలాబాద్ గ్రామీణ మండలం బూర్నూర్ గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కూలిపోయిన పలు ఇండ్లు, నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం బాధితులు, రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ వడగండ్ల వానతో ఇండ్లు కూలిన వారికి వెంటనే డబుల్ బెడ్‌రూంలు నిర్మించి ఇవ్వడంతో పాటు తక్షణ సాయం కింద రూ.15వేలు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ యంత్రాంగం గ్రామాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు గ్రామాన్ని సందర్శించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. పత్తి, సోయా, కూరగాయలు పంటలు సుమారు 200 ఎకరాల్లో పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచుకున్న టేకు చెట్లు కూడా నేలకూలాయని, ఎకరానికి రూ.30వేలు నష్ట పరిహారం అందించాలని, ఎరువులు, విత్తనాలు ఉచితంగా అందజేయాలని పేర్కొన్నారు.

బాధిత రైతు కుటుంబానికి పరామర్శ

వరదల సమయంలో వాగుదాటుతూ ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మరణించిన ఆదిలాబాద్ గ్రామీణం చాందా(టి) గ్రామానికి చెందిన షిండే దశరథ్ కుటుంబాన్ని బుధవారం సీపీఐ(ఎం) నాయకులు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరద మృతులకు అందించే నష్ట పరిహారాన్ని అందించాలని, దళిత బంధు పథకం వర్తింజేయడంతో పాటు డబుల్‌బెడ్‌రూం నిర్మించి ఇవ్వాలని తెలిపారు. పిల్లల చదువుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యవర్గ సభ్యుడు లంక రాఘవులు, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ ఆశన్న, ముకినేపల్లి గంగన్న, గంగన్న, కడదరపు ఆశన్న పాల్గొన్నారు.



రెండో రోజు రిమ్స్ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు డీఎంఈ సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమర్జేన్సీ బ్లాక్ ఎదుట నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ కృష్ణ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీ తీసుకున్న అగ్రిమెంట్ ప్రకారం కార్మికులకు కాంట్రాక్టర్ వేతనాలు ఇవ్వకపోతే అర్థం ఏంటని ప్రశ్నించారు. ఇది ఎంత వరకు సమంజసమని రిమ్స్ డైరెక్టర్‌ను, జిల్లా అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా రిమ్స్ డైరెక్టర్ జిల్లా అధికారులు వెంటనే స్పందించి కృష్ణ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీ వారిని తొలగించి సర్క్యులర్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కండ్ల కలక వ్యాధితో ఆందోళన చెందొద్దు

నవతెలంగాణ-నార్నూర్

కండ్ల కలక వ్యాధితో విద్యార్థులు ఆందోళన చెందవద్దని అడిషనల్ డీఎంహెచ్ఓ బాలు సూచించారు. బుధవారం మండలంలోని తాడిహత్నూర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉమ్మడి మండలంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నారని వాతావరణ మార్పుల వల కండ్ల కలక వ్యాధి సోకుతుందని, మూడు, నాలుగు రోజులకు అదే తగ్గుతుందని అన్నారు. ఈ వ్యాదితో భయపడాల్సిన అవసరం లేదని, విద్యార్థులకు భరోసా నిచ్చారు. ఈ వ్యాధితో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూచించారు. వారి వెంట పీహెచ్‌సీ వైద్యుడు రాంబాబు, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఇటీవల భారీ వర్షాల కారణంగా వాయిదా వేయగా ఈనెల 3న గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో డివిజన్ స్థాయిలో, మండలస్థాయిలో, గ్రామస్థాయిలో ప్రతి పాఠశాలలో, కళాశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉంటుందని తెలిపారు. 1 నుంచి 19 సంవత్సరాలలోపు అందరూ వేసుకోవాలని సూచించారు. ఖాళీ కడుపుతో ఉన్నవారికి ఈ మాత్ర ఇవ్వకూడదని అన్నారు. పాఠశాల, కాలేజీలలో పిల్లలకు సంబంధిత ఉపాధ్యాయులు మాత్రలు వేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అంగన్‌వాడీ టీచర్‌లు మాత్రలు వేయాలని అన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్నా విద్యార్థులను పట్టించుకోరా..?

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వర్షాకాలం సీజనల్ వ్యాధులతో విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతున్న అధికారులు పటించుకోవడం లేదని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్రం అశోక్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని కుమురం భీమ్ భవన్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో పాఠశాలలో, హాస్టల్ విద్యార్థులందరికీ వర్షాకాలం వచ్చిందంటే చాలు కంటిలో మంట, జ్వరం, వాంతులు, విరేచనాలు, అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా గురుకుల, ఆశ్రమ పాఠశాలలో కంటి వ్యాధితో బాధపడుతున్న కూడా అక్కడి హెడ్ మాస్టర్ ప్రిన్సిపల్ పట్టించుకోడం లేదన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు సిడం సాయికుమార్, కుమ్రం భుజంగ్‌రావు, రవి, రాజు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న తేలు విశ్వతేజా పది సంవత్సరాల క్రితమే తండ్రి మరణించారు. తల్లి అన్నపూర్ణ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ తన ఇంటికి వెళ్లి అతనికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. తనవంతు ఆర్థిక సాయం అందించారు. తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. బుర్కపల్లి గ్రామానికి చెందిన యువ మోర్చా మండల అధ్యక్షులు బాక్రి లక్ష్మణ్ తాత మంగల్ సింగ్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. భవాని తండా గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త రబడే రాజు తండ్రి రబడే అమర్‌సింగ్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఈరా సింగ్, మండల ప్రధాన కార్యదర్శి సాబ్లె సంతోష్ సింగ్, బోథ్ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోడసం శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం నవీన్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కపల్లి రాములు, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు ధర్మపురి రాఘవులు, పోర్ట్ మండల అధ్యక్షులు సుభాష్ సూర్య, ఓబీసీ మండల కార్యదర్శి భాక్రె శేఖర్ ఉన్నారు.

నూతన డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇచ్చోడలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించినందుకు బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు ఆదిలాబాద్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాగ్‌రామ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అడ్మిషన్లకు సంబంధించిన ప్రక్రియ గురించి ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా ఇచ్చోడ నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ గా జాగ్‌రామ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు కొరకు ఈనెల 7 నుంచి 13 వరకు స్పెషల్ పేజ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బీఏ, బికాం, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్ నాలుగు కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఆయా కోర్సులల్లో 60 సీట్ల చొప్పున అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విషయం

నవతెలంగాణ-ఖానాపూర్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఎంతో గొప్ప విషయమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సకల జనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి సేవలను గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్న 43వేల ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మండల జెడ్పీటీసీ ఎంపీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

జావెలింగ్ త్రో ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ జిల్లా పేరు దేశం నలుమూలల చాటి చెప్పేలా జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన జావెలింగ్ త్రో ఎంపిక పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా 400, 100 మీటర్ల జావెలింగ్ త్రో ఎంపిక పోటీలను చైర్మెన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే జోగు రామన్న సహకారంతో క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. క్రీడాకారులు మంచి ఉత్సాహంతో తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ జిల్లాకు విజయాలు తెచ్చి పెట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేష్‌తో పాటు పలువురు పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.


ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుకోవాలని ఆదివాసీ గ్రామాలలో ఈనెల ఒకటి నుంచి 15 వరకు జెండా పండుగ నిర్వహించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో టీఏజీఎస్ జెండాను బుధవారం ఆవిష్కరించారు. పోడు భూముల పట్టాలు ఇంకా చాలా మందికి ఇవ్వలేదని అన్నారు. వెంటనే ఎఫ్ఆర్ఓ కమిటీ రీసర్వే చేసి ఎవరికైతే పట్టా హక్కుదారులు సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సాంస్కృతిక ఉపాధ్యక్షుడు పూసం గణేష్, కుమ్రం దీపక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్, యాప్ ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



డాడీస్ రోడ్ వాహన సురక్షిత యాప్‌ను బుధవారం ఎమ్మెల్యే జోగు రామన్న ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఎదురుగా యెనగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో డాడీస్ రోడ్ ఫ్రాంచైసీని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి సేవలను ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాడీస్ రోడ్ యాప్ కేవలం రూ.599 లకు జీవిత కాలం వ్యాలీడీటీతో పొందవచ్చన్నారు. ఈ యాప్ ఎక్కడ ప్రమాదం జరిగినా వెంటనే యాప్ నుంచి స్కాన్ చేస్తే వారి కుటుంబ సభ్యులకు సమాచారం వెళుతుందని అన్నారు. అలాగే పార్కింగ్, బ్లడ్, వెహికల్ టోయింగ్, తదితర చాలా రకాల సమాచారం ఈ యాప్‌లో ఉందని తెలిపారు. అందరూ ఈ డాడీస్ రోడ్ అప్ ఫోన్‌లో వేసుకొని రూ.599తో స్టిక్కర్ కొనుక్కొని డాడీస్ రోడ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాము, టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు బేత రమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బాదం గంగన్న, ఎంపీపీ గండ్రత్ రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, మావల జెడ్పీటీసీ రాజేశ్వర్, మెట్టు ప్రహ్లాద్, బండారి దేవన్న, గుడిహత్నూర్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనారాయణ, నిర్వాహకులు షిండే రాజు, భాస్కర్ యనగంటి, ప్రవీణ్, సతీష్, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

హర్యానా రాష్ట్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిడ్జ్ మండల్ జిల్లా అభిషేక్ యాత్రపై జరిగిన దాడికి నిరసన తెలుపుతూ బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునివ్వగా పోలీసులు హిందూ సంఘాల నాయకులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి ఖండిస్తున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం కావాలని మెజార్టీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తుందని పేర్కొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, ఉయిక ఇందిరా అన్నారు. బుధవారం మావల మండలంలోని కుమురం భీం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆగష్టు 9న, నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆదివాసీల స్వయం పాలన ఆత్మగౌరవం, అస్థిత్వం కోసం ఆదివాసుల హక్కుల సాధన కోసం నిరంతరం తమ వంతుగా పోరాటం చేయాలని అన్నారు. 9 తెగల ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, రాయి సెంటర్‌ల ప్రతినిధులు, గ్రామపటేళ్లు, దేవారిలు, గటియల్, మహాజన్స్, సర్పంచ్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ, వివిధ హోదాల్లో ఉన్నా ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు, విద్యార్థులు, కార్మిక కర్షక వర్గాల ప్రజలు, మహిళలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెట్టి పారుబాయి, మడావి అనసూయ, మహిళలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు : సీడీపీఓ నర్సమ్మ

నవతెలంగాణ-తాంసి

తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయని ఐసీడీఎస్ సీడీపీఓ నర్సమ్మ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని మర్కగుడా గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు, తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్య పరంగా కలిగే మేలును వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో నివసించే గర్భిణీ స్త్రీలు ప్రతినెలా ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరగాలని అన్నారు. బాలింతలు తమ పుట్టిన బిడ్డకు తప్పకుండా తల్లి పాలు ఇవ్వాలని తెలిపారు. అరు నెలల వరకు కేవలం తల్లిపాలను పట్టాలన్నారు. తల్లిపాల వలన బిడ్డ ఆరోగ్యంగా ఉండటంతో పాటు తల్లికుడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలకు అర్థం అయ్యే విధంగా చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడవి సునీత, సూపర్‌వైజర్ ముంతాజ్,



ఏపీఎం ప్రసాద్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

కార్మిక గర్జనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆగష్టు 04న హైదరాబాద్‌లో జరగబోయే కార్మిక గర్జనను విజయవంతం చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కుమురం భీం భవన్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం గాలి కొదిలేసిందని అన్నారు. సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికుడు ప్రాణాలు కోల్పోతే, భీమా సౌకర్యం లేక కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదన్నారు. కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోతున్నదని, దీనికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కార్మిక గర్జన సభను కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గౌరాల సుభాష్, సహాయ కార్యదర్శి నితిన్, నాయకులు రాజు పాల్గొన్నారు.

రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. బుధవారం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని యాపల్‌గూడ, బూర్నూర్, చిచ్‌ధరి, లోహారా, జముల్‌ధరి తదితర గ్రామాల్లో పర్యటిస్తూ వరద గురైన పంట క్షేత్రాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని రైతులతో కాలినడకన పంట పొలాలలో కలియ తిరుగుతూ పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగం సర్వే నిర్వహించిన, అనంతరం నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. యాపల్‌గూడ వద్ద గల తీన్ నాలా డ్యాంను పరిశీలించిన, అనంతరం నిపుణుల కమిటి సూచనల మేరకు డ్యాం సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామని తెలిపారు. రైతుల్లో భరోసా కల్పిస్తూ వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. వర్షాలతో పలువురి ఇండ్లు ధ్వంసం కాగా బాధితులకు ధైర్యం చెప్పారు. త్వరలో ప్రారంభమయ్యే గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారికి



ఇండ్లు కట్టిస్తామని హామీ ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియచేశారు. రైతులు అధైర్యపడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీష్ యాదవ్, మెట్టు ప్రహ్లాద్, గంగయ్య, రమణ, స్వామి, కుమ్రం రాజు, సర్పంచ్ అశోక్, ముకుందరావు పాల్గొన్నారు.

మూడిండ్లలో దొంగతనం

- రెండు తులాల బంగారం
- 35తులాల వెండి ఆభరణాల చోరీ

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో మంగళవారం రాత్రి మూడిండ్లలో దొంగలు పడి, రెండు తులాల బంగారం, 30 తులాల వెండి ఆభరణాలు చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్‌కు చెందిన ఎడమల లావణ్య ఇంటికి తాళాలు వేసి తన చెల్లెలి ఇంటికి వెళ్లగా ఇదే అదునుగా భావించి, ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో వున్న 18 గ్రాముల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలు దొంగిలించారు. మిట్టపల్లి బాబురావు, ఎడ్ల నాగలక్ష్మి వారి ఇంట్లో కూడా గుర్తు తెలియని, దొంగలు తలుపు తాళాలు పగులగొట్టి రెండు గ్రాముల బంగారం, పది గ్రాముల వెండి ఆభరణాలను దొంగతనం చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని ఫింగర్ ప్రింట్ టీం, ఎస్సై శంకర్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా తమ ఇంటి నుంచి బయటకు వెళ్లు సమయంలో ఏదైనా విలువైన వస్తువులు తమ ఇంట్లో పెట్టి వెళ్లవద్దని, ఎవరైనా అనుమాన స్పదంగా తిరుగుతున్న, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

తాండూర్ : భారీ వర్షాలకు అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను సరిచేస్తూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీధర్‌రావు సూచించారు. మండలంలోని నీలాయిపల్లి, తాండూర్ గ్రామ పంచాయతీలను సందర్శించి, శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల నీరు నిలిచిన ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వెయ్యాలని దోమలు వృద్ధి చెందకుండా బయోపిక్ స్ప్రే చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలోని ప్రతి రోడ్డు, నాలీలు శుభ్రంగా ఉంచాలని, ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చెయ్యాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై శ్రద్ధ వహించాలని చెప్పారు. జరగబోయే ప్రత్యేక బందాల తనిఖీల్లో ఏ ఒక్క లోటు కనిపించకూడదన్నారు. తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డు ప్రక్కకు చెత్త ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నీలాయిపల్లి గ్రామ పంచాయతీ సెవెన్ రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఎంపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

అనునిత్యం జనపక్షం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
గురువారం 03 ఆగస్టు 2023

మండలంలో తొలి మెట్టు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని తంగళ్ళపల్లి పాఠశాలలో బుధవారం మండల స్థాయి తొలిమెట్టు కార్యక్రమాన్ని ఎంఈఓ వాసాల ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 2 నుంచి 8వ తేది వరకు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు సరైన మౌళిక భాష గణిత సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల విద్య పూర్తయ్యే సరికి విద్యార్థులందరు తెలుగు, ఇంగ్లీష్, గణితములో పూర్తి స్థాయి సామర్థ్యాలు సాధించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వము ఉపాధ్యాయులకు అందిస్తున్న ఉచిత ట్యాబ్స్, విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ఉచిత వర్క్ బుక్స్ అందిస్తున్నందున వాటిని ఉపయోగించి విద్యార్థులు పూర్తి విషయ పరిజ్ఞానం పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సత్యనారాయణ, రిసోర్స్ పర్సన్స్ వేణుగోపాల్‌రావు, మల్లేష్, పరిశీలకులు విద్యాసాగర్ పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

నవతెలంగాణ-జన్నారం

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జాడి సంజీవరాణి, గంజాయిల జమున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కార్యదర్శి లావణ్య , వార్డు సభ్యురాలు సిందం శిరీష పాల్గొన్నారు. అదేవిదంగా రేండ్లగూడ గ్రామంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దాముక మమత కరుణాకర్ సూపర్‌వైజర్ కవిత, అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ పాల్గొన్నారు.

భీమిని : మండలంలోని బిట్టురుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. గ్రామంలో ఆవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతనంతరం సూర్‌వైజర్ రమాదేవి గర్భిణి, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్ విజయ లక్ష్మి, ఆయా భీమక్క పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలి

నవతెలంగాణ-జన్నారం.

రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని చింతల పల్లె గ్రామ పంచాయితీలో రైతుల ఆవులు, గేదెలు, దూడలకు నట్టల నివారణ, గాలి కుంటు టీకాలు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో చింతలపల్లి సర్పంచ్ లక్ష్మీ రాజన్న, ఎంపీటీసీ రాజన్న, అసిస్టెంట్ శిరీష, సిబ్బంది రెహమాన్, కిషన్, సంజీవ్, సాగర్, వినోద్, ఆదిత్య, గోపాల మిత్రలు రాజన్న, రమేష్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దండేపల్లి

సీసనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగాఉండాలని ఉచిత పశు వైద్య శిబిరాలను పసుపోషకులు సద్వివినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి ధనుంజయ్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 538 గాలికుంటు టీకాలు, 631 పశువులకు నట్ల నివారణ మందులు ఉచితంగా అందజేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ జబ్బ వాపు, గొంతు వాపు, వ్యాది నిరోధక మందులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కృష్ణవేణి, శ్రవణ్ కుమార్, అంజుం, ఇబ్రహీం షరీఫ్, తిరుపతి పశుపోషకులు పాల్గొన్నారు.

న్యాక్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

నవతెలంగాణ-జన్నారం

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు సౌజన్యంతో న్యక్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు కుట్టు శిక్షణ పొందిన 43 మందికి మహిళలకు బుధవారం ఉచితంగా కుట్టు మిషన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా కార్మిక శాక అధికారి రామ్మోహన్ హాజరై కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ భవనంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కల ప్రభాకర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఏడీ నాగేంద్రం, సిబ్బంది మేరీ విక్టోరియ, అమృత, సోషల్ అక్టీవీటి ప్రభాకర్ పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చింతలమానేపల్ల

మండల కేంద్రంలో మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై వెంకటేష్ నిరు పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. మా ఫౌండేషన్ ప్రతినిధి లోడెల్లి ప్రవీణ్, బొర్కుట్ వెంకన్న, శేఖర్, రాజమౌళి, రైత్ రాకేష్, బింకరి నారయణ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల నిరసన ర్యాలీ , గాంధీ విగ్రహాని వినతి

నవతెలంగాణ-దండేపల్లి

ఎన్నో ఏళ్లుగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు. రోడ్డుపై బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

9,10న మహా ధర్నా విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9, 10 తేదీలలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహా ధర్నాలను జిల్లాలోని కార్మిక వర్గం విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ కోరారు. బుధవారం మహాధర్నా వాల్ పోస్టర్లను జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు అనేక త్యాగాలు, పోరాటాలతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా గా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందని, కార్మిక వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 5 కనీస జీవోలను అమలు చేయాలని అన్నారు. రైతాంగానికి కనీసం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం లాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయరాదని ప్రభుత్వ రంగలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, నాయకులు శ్రీనివాస్, ఎల్ దివాకర్ మోహన్, కొమురక్క పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ పట్టణ ఏఈగా సదాశివ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యుత్ శాఖ ఆసిఫాబాద్ పట్టణ ఏఈగా ఎం.సదాశివ్ బాధ్యతలు స్వీకరించారు. పట్టణ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఫిరోజ్ ఖాన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. నియామక ఉత్తర్వులను విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా సదాశివ్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

వరద సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో వరద సహాయక చర్యలు చేపట్టేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కుతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తుగా తీసుకున్న రక్షణ చర్యలతో తీవ్ర ఇబ్బందులు, ప్రాణ నష్టాల నుండి కాపాడుకోగలిగామని అన్నారు. ఇకముందు భారీ వర్షాలు కురిసినప్పుడు సంభవించే వరదలపై ఆదివాసి, గిరిజన గ్రామాలు, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వరద పరిస్థితులను అత్యవసరమైతేనే బయటకు రావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంతెనల వద్ద పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుని ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల సహాయార్థం సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ 6304686505 నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, తహసీల్దార్లు, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు అందించాలని తెలిపారు. గర్భిణీలను ముందుగానే ఆస్పత్రులకు తరలించాలని, వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహించే వాగులను గుర్తించి ప్రజలు, పశువులు అటువైపు వెళ్ళకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాలతో తెగిపోయిన వంతెనలు, దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యాదవ్ రావు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, సర్మెడి కూర్సింగ మోతిరాం పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి



నవతెలంగాణ-హాజీపూర్

నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్ట్‌కు నిరసనగా బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మిట్టపల్లి తిరుపతి మాట్లడతూ తెలంగాణ రాష్ట్రంలో విభజన హామీలను అమలు చేసి గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ సమగ్రతకు నష్టం చేసే నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలన్నారు. కరిక్యూలమ్ ఫ్రేమ్ వర్క్ పేరిట ఆరెస్సెస్ మత సిద్దాంతాన్ని విద్యారంగంలో జోడించే ఎన్ఈపీని రద్దు చేయాలన్నారు. ఫెడరల్ విద్యావ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని లేకుండా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థలు ఏర్పాటు చేసి, విద్యారంగానికి నిధులు మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుపై కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు దూరం చేస్తున్న బీజేపీ, ఎన్ఈపీని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. వృతివిద్య పేరుతో చదువు మధ్యలో మానేయాడానికి ప్రోత్సహిస్తున్న ఎన్ఈపీ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఈదునూరి అభినవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ప్రభుత్వ భూములను బీడీపీపీ భూములను కొందరు అక్రమార్కులు కబ్జాలు చేస్తున్నారని వాటిని కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణును కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన నాటి నుంచి జిల్లాలో భూములకు విలువ పెరగటంతో కొందులు దాన్ని అదునుగా తీసుకుని ప్రభుత్వ భూములపై కన్నేశారని అన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో చాలా వరకు హాస్టల్‌లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని ఆ హాస్టల్‌లకు స్వంత భవనాలు కావాలంటే ప్రభుత్వ భూముల అవసరం అని అలాంటి తరుణంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడితే రేపు హాస్టల్‌లకు స్వంత భవనాలకు స్థలం లేకుండా పోతుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గోడిసెల కార్తిక్, నాయకులు నిఖిల్, టీకానంద్ పాల్గొన్నారు.



అనుచిత వాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోవ విజయ్



నవతెలంగాణ-కెరమెరి

ఆదివాసీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెట్కులే సుకుమార్‌పై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కోవ విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని సాకడ చౌరస్తాలోని కుమురంభీం విగ్రహం వద్ద స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. మాలీ సంఘం ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎస్టీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో నేటి వరకు ఏనాడు ఆదివాసీ సంఘాలు వ్యతిరేకంగా ప్రకటనలు చేయలేదన్నారు. ఇటీవల మాలి సంఘం నాయకులు బీజేపి కార్యాలయంలో కిషన్‌రెడ్డితో సమావేశమై ఆదివాసీలలోని గోండులు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని మాట్లాడడం సరైంది కాదన్నారు. ఆదివాసీ నాయకులపై అసత్య ప్రచారం చేసిన మాలి సంఘం అధినేత తో పాటు స్థానిక మాలి సంఘం నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో మాలి సంఘం సదరు నేతను తిరగనివ్వమని హెచ్చరించారు. అనంతరం మాలి సంఘం నేతపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు పెందూర్ రాజేశ్వర్, సోము, సెడ్మకి తుకరాం, పెందోర్ వినేశ్, కుమురం సాగర్ పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుపై అవగాహన కల్పించాలి

తాండూర్ : ఉద్యానవన శాఖ ప్రోత్సహిస్తున్న పండ్ల తోటల సాగుపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున వారి స్థానంలో వేరేవారితో పనులు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి రోజు కాలువలు రోడ్లు శుభ్రపరిచి బ్లీచింగ్, అంటీలార్వా మిశ్రమాలను చల్లించాలని తెలిపారు. స్వచ్ సర్వేక్షన్‌కు సంబందించిన పనులను చక్కదిద్దుకోవాలని వాల్ పెయింటింగ్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. నర్సరీలలో మిగిలిన మొక్కలను క్రమ పద్దతిలో అమర్చి సంరక్షణ చేపట్టాలన్నారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, ఏపీఓ నందకుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయం

జన్నారం : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షణీయమని బీఆరస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ కళాశాల ఆవరణంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సకలజను సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర కీలకమని వారి సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మారనున్న 43 వేల ఆర్టీసీ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్, జిల్లా అధికార ప్రతినిధి సిటీ మల భరత్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జాడి శంకర్ పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు అందజేయాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

దళితులందరికి దళిత బంధు అందజేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పత్తి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మాయమాటలు చెబుతూ వారి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి పట్టణ ఉపాధ్యక్షుడు జంగపల్లి మల్లయ్య, వైద్య శ్రీనివాస్, పట్టణ ఓబీసీ అధ్యక్షులు వీరమల్ల రాజయ్య, కూనమల్ల బాపు, నర్సయ్య పాల్గొన్నారు.

అనాధాశ్రమానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-హాజీపూర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో బుధవారం నడిచే ఆనంద నిలయనికి విశ్రాంత ఉపాధ్యాయుడు కొండపాక జగదీష్ రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనాధాశ్రమం బిల్డింగ్ ముందు వర్షపు నీరు రాకుండా ఉండేందుకు షెడ్ కావాలని సొసైటీ నిర్వాహకులు జదేష్‌ను కోరగా వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందజేశారు. గతంలో ఆనంద నిలయానికి వాషింగ్ మిషిన్‌ను అందచేయడం జరిగిందనీ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తెలిపారు. జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్‌రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేంధర్‌లు కలిసి కొండపాక జగదీశ్వర్‌ను శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

నేటి నుంచి నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-హాజీపూర్

బారి వర్షాలు కారణంగా ఆగిపోయిన నులి పురుగులు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం గురువారం నుంచి పునః ప్రారంభం కానున్నట్లు డీఎం అండ్ హెచ్ఓ జీ.సుబ్బారాయుడు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో బుధవారం సిబ్బందితో కలిసి పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుంచి 19 ఏండ్ల లోపు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలో చదువుతున్న పిల్లలకు తప్పకుండా వేయించాలని తెలిపారు. కండ్ల కలక వున్నవారికి తగ్గిన తరువాతనే వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బీ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-జన్నారం

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులుగా గాంధీ భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే చేతులు మీదుగా నియామాకపత్రం అందుకున్న ఆజ్మీరా నందు నాయక్‌ని బుధవారం ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాసియుల్లా, నాయకులు కరుణాకర్, మండల అధికార ప్రతినిధి ఏవీఆర్, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి హేమంత్‌చారి పాల్గొన్నారు

అదనపు కలెక్టర్లను కలిసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణులను జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లారు. అదనపు కలెక్టర్లను కలిసిన వారిలో జడ్పీ చైర్ పర్సన్ కోవలక్ష్మి, జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ, బీఆర్ఎస్ సహాయ కార్యదర్శి అరిగేల నాగేశ్వరరావు ఉన్నారు.

కులసంఘాల్లో చైతన్యం రావాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కుల సంఘాల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఈ నెల 6న జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్‌లో నిర్వహించనున్న పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వాన పత్రికను పద్మశాలీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం అంటే అందరిని సంఘటితం చేయడంతో పాటు కుల కట్టుబాట్లను భావితరాలకు తెలిసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాంకిడి ప్రాంతంలో పుట్టిన కొండ లక్ష్మణ్ బాపుజి తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం పోరాటం చేసిన మహానీయుడి వర్గం చాల గొప్పదన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావుకు సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా ఆంజనేయులు, రాష్ట్ర నాయకుడు గుండా శంకర్, ఉమ్మడి జిల్లా మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు ఇరుకుల్లా మంగ, మండల అధ్యక్ష, కార్యదర్శులు కోమటిపల్లి లింగయ్య పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వెంకన్న (ఎస్‌సీసీ డబ్ల్యుయూ-ఐఎఫ్‌టీయూ) డి బ్రహ్మానందం అన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలపై అసెంబ్లీలో చర్చించి వేతనాలు పెంచాలని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టీకరణ ప్రారంభమై సుమారు 25 సంవత్సరాలు అవుతుందని, సింగరేణి వ్యాప్తంగా సుమారు 30 వేల మంది కాంటాక్ట్ కార్మికులు వివిధ డిపార్ట్మెంట్లలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్మికులకు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో అమలు చేస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం పండగ సెలవులు, లీవులు, సర్వీస్ పే, కార్మికుల కుటుంబానికి ఉచిత వైద్య సౌకర్యం, అలవెన్స్‌లు, ప్రమాదంలో కార్మికుడు చనిపోతే కుటుంబానికి నష్టపరిహారం సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తానని, కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ : విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సదానందం కోరారు. బుధవారం అసిస్టెంట్ ట్రెజరీ అధికారిని కరుణశ్రీకి సంఘం తరుపున వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాంకిడి, ఆసిఫాబాద్ ట్రెజరీల నుండి ప్రతి నెల మంజూరయ్యే పెన్షన్ పుస్తక ప్రతిని ఆసిఫాబాద్ యూనిట్‌కు, సిర్పూర్, కాగజ్‌నగర్ ట్రెజరీ ప్రతిని కాగజ్‌నగర్ యూనిట్ కు అందించాలన్నారు. మరణించిన విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం దహన సంస్కారాలకిచ్చే సొమ్మును చనిపోయిన రెండు రోజుల్లోనే అందించాలన్నారు. పెన్షనర్ చనిపోయినట్టయితే వారికి రావలసిన బకాయిలన్నీ నిజమైన కుటుంబసభ్యులకు మాత్రమే అందేట్టు చర్యలు తీసుకోవాలన్నారు. ఒంటరి పెన్షన్ మరణిస్తే చట్టప్రకారం హక్కుదారులకు మొత్తం సొమ్మును అందించాలన్నారు. మరణించి ప్రభుత్వం ద్వారాపొందాల్సిన బకాయిలు 2020-21 నుండి ఇప్పటివరకు తీసుకోని వారి ఫోన్ నెంబర్లతో సహా జాబితాను సంఘం బాధ్యులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గుర్రాల వేంకటేశ్వర్లు, ఆసిఫాబాద్ యూనిట్ అధ్యక్షుడు కే.రమేశ్, ప్రచారకారదర్శి శంకరయ్య, సభ్యులు సుభాష్ సింగ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

నేరగూడలో కార్డన్‌సెర్చ్

నవతెలంగాణ - పెంచికల్‌పేట్



మండలంలోని ఎల్లూరు గ్రామ పంచాయతీలోని నేరగూడ గ్రామంలో బుధవారం ఉదయం ఎస్‌ఐ కొమురయ్య ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు గ్రామంలోకి వస్తే సమాచారం అందించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఏవైన సమస్యలుంటే తమకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ గంగారాం, దహెగాం, పెంచికల్‌పేట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

7లోపు ఇన్‌స్పైర్ నామినేషన్లు పూర్తిచేయాలి

నవతెలంగాణ - రెబ్బెన

మండలంలోని అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు 7లోపు ఇన్‌స్పైర్ నామినేషన్లు పూర్తి చేయాలని జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థుల వివరాలను నామినేషన్ చేయడానికి వీలుంటుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా లక్ష ప్రాజెక్టులను, రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల ఉత్తమ ప్రయోగాలు ఎన్నిక చేయబడుతాయని, వీటిలో ప్రతి ఒక ప్రాజెక్టుకు రూ.10 వేలు కేటాయిస్తారని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ ఆన్‌లైన్ నామినేషన్లు ఈ నెల 7లోగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడి రాందాస్, గంగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్, రిసోర్స్‌పర్సన్ మామిడాల తిరుపతయ్య, బైరాగడె లక్ష్మణ్ పాల్గొన్నారు.

వ్యాపారి కుటుంబానికి సాకటి దశరథ్ పరామర్శ



నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రానికి చెందిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జ్యేష్ఠ కార్యకర్త ఉత్తుర్వర్ గణపతి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ బుధవారం ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, బోథ్ మండలం అధ్యక్షులు సుభాష్ సూర్య, రైపెల్లి సంతోష్, భవన కార్మిక జిల్లా అధ్యక్షులు రెనికుంట సురేష్ ఉన్నారు.

టీబీజీకేయస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ - రెబ్బెన



టీబీజీకేయస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలను బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీహెచ్‌పీలో నాయకులు, కార్మికుల సమక్షంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్మికులందరికి పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రాజిరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, కార్మికులకు అనేక హక్కులు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ నాయకులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

అమ్మవారి సన్నిధిలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతిదేవి అమ్మవారిని బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో సునితాలక్ష్మారెడ్డితో ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట మండల బీఆర్ఎస్ కన్వీనర్ కొర్వ శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ కలీల్, మల్లయ్య యాదవ్ ఉన్నారు.

తల్లిపాల విశిష్టతను తెలియజేయాలి

నవతెలంగాణ-నార్నూర్

గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అంగన్వాడి కార్యకర్తలు వివరించాలని సిడిపిఓ శారద సూచించారు. బుధవారం మండలంలోని ఖైర్దాట్వా గ్రామపంచాయితీలో తల్లిపాల వారోత్సవాల భాగంగా గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. తల్లి పాలతో బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లి ప్రసవమైన గంటలో ఇచ్చే పాలలో పోషకాలు, ఔషధ గుణాలు ఉంటాయన్నారు. తల్లి ముర్రు పాలను పిల్లలకు తప్పకుండా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమా, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. వడ్యాల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన వారోత్సవాలలో సూపర్వైజర్ భాగ్యవతి పాల్గొన్నారు. తల్లి పాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందింపజేస్తుందని సూపర్వైజర్ అన్నారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు.

గ్రూప్-3 శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలోని అల్పసంఖ్యాక వర్గాల నిరుద్యోగుల నుండి గ్రూప్-3 శిక్షణ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి కృష్ణవేణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాకు చెందిన 100 మంది అభ్యర్థులకు 60 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9440332859 నంబరును సంప్రదించాలని సూచించారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

రాబోయే రోజులలో భారీ వర్షాలు ఉన్నందున మున్సిపాలిటీ పరిధిలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండరాదని, వాటిని ఖాళీ చేయాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిథిలావస్థకు చెందిన ఇళ్లు కూలిపోయి ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అవకాశమున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలిపోయే దశలో ఉన్న ఇళ్ల గురించి మున్సిపల్ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

జీపీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

- జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని గ్రామపంచాయతీలలో స్వచ్ఛభారత్ మిషన్ కింద మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పరిషత్ సీఈఓ రత్నమాలతో కలిసి స్వచ్ఛభారత్ మిషన్ క్రింద గ్రామపంచాయతీలలో చేపట్టే మౌలిక వసతులపై ఎంపీడీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో ప్రజా ప్రయోజనం కోసం స్వచ్ఛభారత్ మిషన్ క్రింద పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులతో కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో చేపట్టిన వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు స్వచ్ఛభారత్ మిషన్ సభ్యులు ఎంపికైన గ్రామపంచాయతీలలో పర్యటించనున్నందున ఆయా గ్రామ పంచాయితీలలో వాల్ పెయింటింగ్, డంపింగ్ యార్డుల నిర్వహణ, రహదారులు, మురుగు కాలువల పరిశుభ్రత, గ్రామాలలోని బహిరంగ ప్రదేశాలలో చెత్తకుండీల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ ద్వారా తడి, పొడి చెత్తల సేకరణ, వేరువేరుగా కంపార్ట్‌మెంట్ల నిర్వహణ, గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఈ విషయాల్లో సంబంధిత అధికారులు జాగ్రత చర్యలు చేపట్టాలని సూచించారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జాఫర్



నవతెలంగాణ-కెరమెరి

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాఫర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పాలసీని రద్దు చేయాలన్నారు. నూతన జాతీయ విధానం పాలసీ ద్వారా పేద పిల్లలకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాల కళాశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచి, పెండింగ్‌లో ఉన్నటువంటి స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. గిరిజ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాన్ని ఉధతం చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు, రామచందర్ నాయకులు, తిరుపతి, మారుతి పాల్గొన్నారు.

మర్యాదగా వ్యవహరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పోలీస్‌స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పోలీస్‌స్టేషన్‌లో కేసులకు సంబంధించిన పురోగతి సమీక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మద్యే ఉంటూ పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. సిబ్బందికి ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువకావాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ సీఐ సురేశ్, ఎస్సైలు ప్రవీణ్, మహేందర్, రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీఓగా కదం సురేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా కదం సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ బొర్కాడే హేమంత్ సహదేవరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఉట్నూర్ ఆర్డీఓగా పనిచేసి బదిలీపై ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిగా విధుల్లో చేరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రానికి చెందిన జాదవ్ మాణిక్‌రావు ఆదివారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలిసిన నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు బుధవారం మృతుని కుమారుడు జాదవ్ ఆనంద్‌రావును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గుండంపల్లి గ్రామనికి చెందిన కొమ్ముల నర్సారెడ్డి అనారోగ్యంతో మరణించగా కుమారుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఇటీవల వరదలకు తెగిపోయిన కాలువలు, రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిరావు వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన బీజేపీ నాయకురాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. కళాశాలలో సరైన వసతులు లేక, పోస్టులు ఖాళీగా ఉండటంతో కాలేజీ సరైన స్థాయిలో పనిచేయడం లేదన్నారు. సరైన వసతులు లేక 40 మంది విద్యార్థులు ఉండాల్సిన చోట కేవలం 4 మాత్రమే ఉన్నారనీ, కాలేజీను అప్‌గ్రేడ్ చేసి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. అదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాలేజ్ అప్ గ్రేడ్ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే గత 20 సంవత్సారాలుగా పనిచేస్తున్న వారికి కనీసం ఉద్యోగ భద్రత లేదని, అలాగే గత కొన్ని నెలలుగా వారికి వేతనాలు రావట్లేదని వెంటనే పెండింగ్ వేతనాలు వచ్చేలా చూడాలని అన్నారు. ఆమె వెంట బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులకు బీజేపీ సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అభినందించారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులను బుధవారం అశోక్ బుద్ధవిహార్‌లో సభ్యులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ వారికి శుభాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

దడువాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ యార్డులో పనిచేస్తున్న దడువాయిలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమండ్ చేశారు. దీనికి మద్దతు తెలపాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ దడువాయి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం దడువాయి సంఘం నాయకులను హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో ఫోన్లో మాట్లాడించగా ఆయన సానుకూలంగా స్పందించి, అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కాంబ్లే భీంరావ్

నవతెలంగాణ-బోథ్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కాంబ్లే భీంరావ్‌ను నియమిస్తు బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ స్రవంతి నియామక పత్రాన్ని అందించారు. అలాగే జిల్లా మహర్ సంఘం అధ్యక్షుడుగా కొనసాగుతూ బోథ్ మండలంలోని చింతల్‌బోరి గ్రామానికి చెందిన భీంరావు ఎస్సీ, ఎస్టీ కమిషన్ గతంలో నివేదిక పెట్టడం ఆయనను సభ్యుడుగా నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలోని అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి ఓడ్ కులస్తుల వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఓడ్ కుల సంక్షేమ సంఘం జిల్లా ఆధ్వర్యంలో బీజేపీ అధ్యక్షులు పాయల శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 16 కులాలను గుర్తించి, బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆమోదం తెలిపింది. కాని ఇంకా కేంద్ర ప్రభుత్వం అమలు పరచలేదని అన్నారు. ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో 16 కులాల గణన ప్రక్రియ ప్రారంభమయ్యిందని మరికొద్ది రోజుల్లో అమలులోకి వస్తుందని తెలిపారు.

కాళేశ్వరం కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యేదెన్నడు

- కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు



నవతెలంగాణ-దిలావర్‌పూర్

నిర్మల్ జిల్లాలో 50 వేల ఎకరాలకు అదనంగా సాగునీరును అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన కాళేశ్వరం 27వ నెంబర్ ప్యాకేజీ హైలెవల్ కాలువ పనులు వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామ సమీపంలో కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుంచి ఈ కాలువ పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయని విమర్శించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కేవలం కమీషన్ సమీక్షలపై మాత్రమే శ్రద్ధ వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. న్యూలోలం గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న కాలువలోకి చేరిన వర్షపు నీరు తిరిగి వెనక్కి రావడంతో పంట పొలాలు నీట మునుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ తవ్వకాలు చేపట్టి ఎండ్లు గడుస్తుండటంతో భారీ వర్షాలు వరదలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాణ్యత లేకుండా నిర్మిస్తున్న కాలువలకు గండ్లు పొడుతున్నాయని పేర్కొన్నారు. నిర్మాణ గడువు ముగిసిందని, అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మాణం నత్త నడకన కొనసాగుతున్నాయని అన్నారు. వెంటనే కాళేశ్వరం కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సాదా సుదర్శన్, నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, మోహన్‌రావు, కాల్వ లస్మన్న, అర్గుల రమణ, మహేందర్, సాయన్న, నిమ్మ శ్రీహరి, సలీం, హఫీజ్ ఉన్నారు.

ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా శంకర్

నవతెలంగాణ-కడెం

కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన లింగాపూర్ గ్రామానికి చెందిన తరి శంకర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ తరపున నియోజకవర్గ నాయకలు సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగరి ప్రీతం, ఉమ్మడి జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్, లింగాపూర్ మాజీ ఎంపీటీసీ భూమన్న, నాయకులు బబ్లు, రాజన్న, రహీమ్, రమేష్, మహిపాల్‌రెడ్డి, బ్రహ్మాచారి, నారాయణ, చాంద్‌పాషా, కోటయ్య, నర్సయ్య, గంగన్న పాల్గొన్నారు.

రోడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

పంచాయతీల్లోని రోడ్లు, డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మోర్కండి, గులాబ్ తండా, చింతల్‌సాంగ్వి తదితర గ్రామాల్లోని ప్రధాన రోడ్లు డ్రైనేజీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలి

నవతెలంగాణ-బాసర

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులను రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామారావు పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కౌట, ఓని గ్రామాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను, రహదారులను, ఇండ్లను పరిశీలించారు. వర్షాలకు మునిగిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని, ఇండ్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు దెబ్బతిన్న వారికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో కౌట సర్పంచ్ మధు పటేల్, బిజెపి నాయకులు సాయినాథ్, రమేష్, శ్రీనివాస్, పోతన్న, భాను ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియా జీఎంగా రవిప్రసాద్ బాధ్యతలు

నవతెలంగాణ - రెబ్బెన

బుధవారం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా డి రవిప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. అన్ని విభాగాల డిపార్టుమెంట్లు, అధిపతులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీఎంకు శాలువాలు కప్పి మొక్కలను బహూకరించారు. అనంతరం బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ జీఎం కార్యాలయం ఆవరణలోని అన్ని డిపార్టుమెంటు గదులను ఒక్కొక్కటిగా సందర్శించారు. గదులు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మచ్చగిరి నరేందర్, ఏజీఎం పీఅండ్ఎం తిరుమలరావు, పీఓ ఎన్ సత్యనారాయణ, గోలేటి ఓసీ పీఓ ఉమాకాంత్, డీజీఎం సివిల్ సతీష్‌బాబు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహరా, డీజీఎం ఎఫ్అండ్ఎ రామారావు, ఏరియా సర్వే అధికారి చంద్రశేఖర్, డీజీఎం సీహెచ్‌పీ జాడె భీంరావు, పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు, సెక్యూరిటీ మేనేజర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వలేదు...



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్టంలో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వ బృందం వచ్చి సర్వేలు పూర్తి చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అధికారులు మాత్రం ఏ ఒక్క గ్రామాన్ని సందర్శించలేదని జరిగిన నష్టాన్ని అంచనా వేయలేదని అన్నారు. ఇండ్లల్లో నీళ్లు వచ్చి పూర్తిస్థాయిలో నష్టపోయిన ఎంతోమంది నిర్వాసితుల పరిస్థితుల గురించి ఏలాంటి అంచనాకు రాని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి సహాయం చేయలేదని అన్నారు. నష్టం జరిగిన ప్రతి ఇంటికి 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదన్నారు. కోతకు గురైన పంట పొలాలను తిరిగి పునరుద్ధరించడానికి సుమారు నాలుగు లక్షల ఖర్చు అవుతుందని అయినా వాటికి సంబంధించి ఏలాంటి విధివిధానాలు ప్రభుత్వం నుంచి వెల్లడి కావడం లేదన్నారు. ప్రారంభోత్సవాలకు , శంకుస్థాపనలకు సవారి బంగ్లాల దగ్గర గుండం ఆడటానికి సమయాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా నష్టం జరిగిన ప్రదేశాలలో ప్రభుత్వ అధికారులు వెంటనే అంచన వేసి, రైతులకు ఎలాంటి సహాయం చేస్తారో ప్రకటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్నా ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాని పరిస్థితి ఉందని అన్నారు. వారం రోజుల్లోగా రైతులకు చేయాల్సినటువంటి సాయాన్ని చేయాలని, తిరిగి రైతు తన వ్యవసాయం చేసుకోవడానికి ఏదైనా ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఏ విధంగా సాయం చేస్తుందో స్పష్టత ఇవ్వాలని అన్నారు. సమావేశంలో లోక ప్రవీణ్‌రెడ్డి, జోగు రవి, దినేష్ మటోలియ, మయూర్ చంద్ర, రాందాస్, దయాకర్, మహేందర్, రామ్‌దాస్, ముకుంద్, శివ సాయి పాల్గొన్నారు.

పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-భీమారం

పాడి రైతులు తమ పశు సంపద గురించి అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి రాకేష్ శర్మ సూచించారు. బుధవారం బూరుగుపల్లి గ్రామంలో పశువులకు సీజనల్ వ్యాధుల నివారణ టీకా శిబిరం ఏర్పాటు చేసి ముందస్తు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో పశువుల్లో వ్యాప్తించే గాలికుంటు, లంపీస్కిన్ (ముద్ద చర్మ) వ్యాధి లక్షణాలపై పశు పోషకులకు అవగాహన కల్పించారు. లంపీస్కిన్ వ్యాధి ప్రారంభ దశలో జీవాలకు తీవ్ర జ్వరం, కాళ్ల వాపులతో కూడి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వ్యాధి సోకిన పశువు చర్మంపై దద్దుర్లు ఏర్పడి పుండ్లుగా మారి చివరకు చనిపోతుందని తెలిపారు. వ్యాధి వ్యాప్తిని నివారించేందుకు దోమల వ్యాప్తిని అరికట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సిములు, సంపత్, రమేష్, పశు మిత్ర బృందం పాల్గొన్నారు.

అదనపు గదులు నిర్మాణనికి భూమిపూజ

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండల కేంద్రంలోని హైస్కూల్‌లో రూ.39లక్షలతో నిర్మించే అదనపు గదుల నిర్మాణానికి బుధవారం ఎంపీపీ అద్వాల పద్మ రమేష్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచ్ ముత్యంరెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లడుతూ బీఆర్ఎస్ హయాంలో మాత్రమే పాఠశాలల అభివృద్ధి జరుగుతోందన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహాయ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమలు చేస్తామని జడ్పీటీసీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.